నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

ఎంఎల్‌ఎ మంతెన రామరాజు

ఉండి: ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పంట నష్టపోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని, వారికి ఎకరాకు రూ.40,000 నష్టపరిహారం ఇవ్వాలని ఎంఎల్‌ఎ మంతెన రామరాజు డిమాండ్ చేశారు. మంగళవారం వాండ్రం, పెదపుల్లేరు గ్రామాల్లో ఎంఎల్‌ఎ మంతెన రామరాజు, పంట నష్టం అంచనా కమిటీ సభ్యులు భూపతిరాజు తిమ్మరాజు, కొత్తా నాగేంద్ర కుమార్, దాసరి ఆంజనేయులు, పెద్దిశెట్టి వెంకట నరసింహారావు పర్యటించి పంట పొలాలను పరిశీలించి రైతుల కష్టనష్టాలను తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి తాడేపల్లి ప్యాలెస్ నుంచి బయటకొచ్చి రైతులతో మాట్లాడాలన్నారు. నష్టపరిహారం కౌలు రైతులకు నేరుగా అందించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పొత్తూరి వెంకటేశ్వరరాజు, జుత్తిగ శ్రీనివాస్, కందుల బలరాం, హరినాయుడు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల సమ్మె ప్రారంభం

భీమవరంలో సమ్మె చేస్తున్న అంగన్‌వాడీలు

- రోడ్కెక్కిన 3 వేల మంది అంగన్‌వాడీలు
- కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్
- సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యూటీ అమలు చేయాలి
- మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్పు చేయాలి

జిల్లా వ్యాప్తంగా అంగన్‌వాడీలు సమ్మె సైరన్ మోగించారు. అంగన్‌వాడీ కేంద్రాలను మూసివేసి కార్యకర్తలు, ఆయాలు రోడ్డెక్కి సమస్యలపై గళంవిప్పారు. జిల్లా కేంద్రం భీమవరంతోపాటు మున్సిపల్ పట్టణాలు, నగరపాలక, మండల కేంద్రంలో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసుకొని అంగన్‌వాడీలు చేసిన నిరసనలు హోరెత్తాయి. ప్రభుత్వం ఇచ్చిన హామీలు, దీర్ఘకాలికంగా వేధిస్తున్న సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినదించారు. కనీస వేతనం రూ.26 వేలు అందించాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యూటీ అమలు చేయాలని, మినీ సెంటర్లను మెయిన్ సెంట్రర్‌గా మార్పు చేయాలని తదితర సమస్యలపై డిమాండ్ చేశారు.

ప్రజాశక్తి - భీమవరం

గ్రామీణ ప్రాంతాల్లో అంగన్‌వాడీ కేంద్రాలు ప్రజలకు ఎన్నో సేవలందిస్తున్నాయి. గర్భిణులకు, బాలింతలకు పౌష్టికాహారాన్ని అందించడంతోపాటు చిన్నారుల ఆలనా పాలనా చూసి వారి బంగారు భవిష్యత్తుకు ప్రాథమిక విద్యనందించడంలో కీలకపాత్ర పోషిస్తున్నాయి. అయితే ఈ కేంద్రాల్లో పనిచేస్తున్న అంగన్‌వాడీల పరిస్థితి అగమ్య గోచరంగా మారింది. కీలక రంగంలో మెరుగైన సేవలందిస్తున్న అంగన్‌వాడీలు అనేక రకాల సమస్యలతో సతమతమవుతున్నారు. జిల్లాలో మినీ అంగన్‌వాడీ కేంద్రాలు 70, మెయిన్ అంగన్‌వాడీ కేంద్రాలు 1500 వరకూ ఉన్నాయి. ఆయా కేంద్రాల్లో ఆయాలు, టీచర్లు కలిపి సుమారు 3 వేల మంది వరకూ పనిచేస్తున్నారు. అయితే ప్రభుత్వం అంగన్‌వాడీల పట్ల ఉదాశీనంగా వ్యవహరిస్తోంది. ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడమే కాకుండా సమస్యలు పరిష్కరించడంలో తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నాయి. ఒకపక్క బిజెపి ప్రభుత్వం ఐసిడిఎస్ లక్ష్యానికి తూట్లు పొడుస్తూ చిన్నాభిన్నం చేస్తోంది. వైసిపి ప్రభుత్వం అంగన్‌వాడీల సమస్యలను పూర్తిగా నిర్వీర్యం చేసే ఆలోచనతో ముందుకు సాగుతోంది. ఎన్నో పోరాటాల ఫలితంగా 2018లో అంగన్‌వాడీ వర్కర్లకు రూ.1500, హెల్పర్లకు రూ.750, మినీ వర్కర్లకు రూ.1,250 వేతనాన్ని పెంచుతూ ప్రభుత్వం ప్రకటించింది. అయితే నేటికీ ఆ హామీ ప్రకటనకే పరిమితమైంది. ఇదిలా ఉంటే 2017 నుంచి ఇప్పటివరకూ టిఎ బిల్లులు కూడా ప్రభుత్వం చెల్లించలేదు. ప్రభుత్వ విధానాల వల్ల పెట్రోల్, డీజిల్, గ్యాస్, నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయి. అయితే పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు నయా పైసా కూడా పెంచిన దాఖల్లాలేవు. 2022 ఏప్రిల్‌లో అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు దేశ వ్యాప్తంగా అంగన్‌వాడీలు 1972 చట్టం ప్రకారం గ్రాడ్యూటీకి అర్హులని చెప్పినప్పటికీ అమలు కావడం లేదు. ఇదిలాఉంటే లబ్ధిదారులను కుదించడానికి పోషణ ట్రాక్ యాప్ తీసుకొచ్చారు. ప్రయివేటీకరణ విధానాలు అమలు చేస్తూనే రకరకాల యాప్‌లు తీసుకొచ్చి విపరీతంగా పనిభారం పెంచింది. ఈ నేపథ్యంలో అంగన్‌వాడీలకు ఉద్యోగ భద్రత, కనీస వేతనం, పింఛను, పిఎఫ్, ఇఎస్‌ఐ, గ్రాడ్యూటీ అమలు చేయడంతో పాటు ఇతర పెండింగ్ సమస్యల పరిష్కారం కోరుతూ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో జిల్లాలో మరోసారి అంగన్‌వాడీలు ఆందోళన బాట పట్టారు. జిల్లా వ్యాప్తంగా అంగన్‌వాడీలు న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కేంద్రాలను మూసివేసి రోడ్డెక్కి 3 వేల మంది ఆయాలు, కార్యకర్తలు సమ్మెబాట పట్టారు. భీమవరంతోపాటు పాలకోడేరు, వీరవాసరం, ఉండి, తాడేపల్లిగూడెం, గణపవరం, యలమంచిలి, తణుకు, పెనుగొండ, ఆకివీడు, ఆచంట మండలంలో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసుకుని నేలపై బైఠాయించి చేసిన నినాదాలు చేశారు.

కూలీలకంటే దారుణంగా వేతనాలు..

పిఎస్.చంద్రకళ, అంగన్‌వాడీ కార్యకర్త, పాలకోడేరు

మాకిచ్చే వేతనాలు ఉపాధి కూలీల కంటే దారుణంగా ఉన్నాయి. ప్రభుత్వ ఉద్యోగం పేరుతో మాకు సంక్షేమ పథకాలు నిలిపివేయడం అన్యాయం. ఇతర రాష్ట్రాల్లో అంగన్‌వాడీల సమస్యలపై ప్రభుత్వాలు స్పంది స్తున్నాయి. వైసిపి ప్రభుత్వం మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించాలి. అంగన్‌వాడీలకు సంక్షేమ పథకాలు అందించాలి.

రూ.26 వేల వేతనం ఇవ్వాలి

సిహెచ్.విమల, అంగన్‌వాడీ కార్యకర్త, పాలకోడేరు

ఉదయం నుంచి సాయంత్రం వరకూ పనిచేస్తున్నా అరకొర వేతనాలే ఇస్తున్నారు. సమావేశాల పేరుతో మండల కేంద్రాలకు, కలెక్టరేట్లకు తిప్పుతున్నారు. కనీసం టిఎడిఎలు కూడా ఇవ్వడం లేదు. ఒకపక్క ఖర్చులు కూడా విపరీతంగా పెరిగాయి. ఇలా అయితే ఎలా బతకాలి. ప్రభుత్వం ఆలోచించాలి. కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి.

రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.5 లక్షలివ్వాలి

ఎస్.ధనలక్ష్మి, అంగన్‌వాడీ హెల్పర్, గొరగనమూడి

ఉద్యోగ విరమణ పొందిన తర్వాత గౌరవప్రదంగా జీవించేందుకు రూ.5 లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలి. 2012 నుంచి అంగన్‌వాడీలకు జీతాలు పెంచలేదు. 2017 నుంచి డిఎలు పెండింగ్‌లో ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వ జిఒ ఇప్పటివరకూ అమలుకు నోచుకోలేదు. మినీ వర్కర్లకు సమానంగా వేతనాలు ఇవ్వాలి.

నాణ్యమైన సరుకులు అందించాలి

వై.వెంకట వేణి, అంగన్‌వాడీ హెల్పర్, గొరగనమూడి

నాణ్యమైన ఆహారం వండాలని చెబుతున్నారు. నాణ్యమైన సరుకులు సరఫరా చేస్తేనే అది సాధ్యపడుతుంది. సొంత డబ్బులు వెచ్చిస్తున్నా తిరిగి ఇచ్చే పరిస్థితి లేదు. కనీసం ఫ్లోర్ క్లీనింగ్ చేసుకోవడానికి ఫినాయిల్ కూడా అందించడం లేదు. నెలలో రెండుసార్లు రూ.200 నుంచి రూ.250 వరకూ వెచ్చించి లైజాల్ కొనుగోలు చేస్తున్నాం.

అదనపు విధులు భరించలేకపోతున్నాం

టి. జెమీమా, అంగన్‌వాడీ కార్యకర్త, కుముదవల్లి

రోజువారీగా చేసే అంగన్‌వాడీ పనులతోనే సతమతమవుతున్నాం. ప్రస్తుతం బిఎల్‌ఒగా నియమించారు. ఈ అదనపు విధులు భరించలేకపోతున్నాను. రెవెన్యూ అధికారులకు చెప్పినా పట్టించుకోలేదు. రెవెన్యూ సిబ్బంది అందుబాటులో ఉన్నా తనకే కావాలని అదనపు విధులు అప్పగించారు. సమావేశాలకు హాజరు కాలేకపోతున్నాను.

పని ఒత్తిడి తట్టుకోలేకపోతున్నాను

వి.విజయలక్ష్మి, అంగన్‌వాడీ కార్యకర్త, కుముదవల్లి

ఒకపక్క కేంద్రం నిర్వహణ చూసుకోవాలి. మరోపక్క స్టాకు, రిజిస్టర్ పనులు, యాప్ పనులు చేయడంతో పాటు పిల్లల ఆలనా పాలనా చూసుకోవాలి. బిఎల్‌ఒగా అదనపు పని అప్పగించడంతో పని ఒత్తిడి పెరిగింది. తట్టుకోలేకపోతున్నాను. రెవెన్యూ అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదు. సమయపాలన లేకుండా సమావేశాలు పెట్టడంతో సతమతమవుతున్నాను.

యాప్ వేధింపులు మానుకోవాలి

జివి.కనకదుర్గ, అంగన్‌వాడీ కార్యకర్త, యనమదుర్రు

ఒకవైపు కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన పోషణ ట్రాకర్ యాప్, మరోవైపు రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన వైఎస్‌ఆర్ పోషణ యాప్ వల్ల పని భారం మరింత పెరిగింది. ఒకే డేటాను రెండు యాప్‌ల్లో అప్‌లోడ్ చేయడానికి ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడుతున్నాయి. నెట్‌వర్క్ సమస్యలు తీవ్రంగా ఉన్నాయి. అప్‌లోడ్ చేయకపోతే చర్యలు తీసుకుంటున్నారు.

మాట్లాడుతున్న గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్

కేంద్ర ప్రభుత్వ పథకాలు వినియోగించుకోండి

వికసిత్ భారత్ సంకల్పయాత్రలో గవర్నర్ అబ్దుల్ నజీర్

ప్రజాశక్తి - దెందులూరు/ఏలూరు టౌన్

భారత ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమపథకాల ప్రయోజనాలను అర్హులందరికి అందజేయడంతోపాటు ఆయా పథకాల అమల్లో సంతృప్తిస్థాయిని సాధించడమే వికసిత్ భారత్ సంకల్పయాత్ర లక్ష్యమని గవర్నర్ జస్టిస్ ఎస్.అబ్దుల్ నజీర్ అన్నారు. వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమం మంగళవారం ఏలూరు జిల్లా దెందులూరు మండలం గాలాయగూడెంలోని శ్రీకృష్ణ కన్వెన్షన్‌లో జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న గవర్నర్ మాట్లాడుతూ ప్రభుత్వం పౌరుల అవసరాలను గుర్తించాలని, వారికి వారి హక్కులను ఇవ్వాలని, ఇది సహజన్యాయమని, సామాజిక న్యాయమని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు అర్హత ఉన్న ఆఖరి లబ్ధిదారుడికి కూడా అందించాలన్నదే సంకల్పయాత్ర లక్ష్యమన్నారు. వివిధ పథకాల కింద అర్హులైన ఇప్పటివరకూ ప్రయోజనాలు పొందని బలహీన వర్గాలను చేరుకోవడానికి, సమాచారవ్యాప్తి, పథకాల గురించి ఈ యాత్ర ద్వారా అవగాహన కల్పిస్తున్నామన్నారు. లబ్ధిదారులతో వారి వ్యక్తిగత అభిప్రాయాలు, అనుభవాలు భాగస్వామ్యం ద్వారా ఇతరులకు అవగాహన కల్పించేందుకు అవకాశం లభిస్తుందన్నారు. ఈ సందర్భంగా సంతృప్త ప్రాతిపదికన భారత ప్రభుత్వం అమలు చేస్తున్న కొన్ని అవుట్‌రిచ్ కార్యక్రమాలను ఆయన వివరించారు. ఆయుష్మాన్ భారత్ యోజన ద్వారా ప్రతి కుటుంబానికీ ఏడాదికి రూ.5 లక్షల ఉచిత ఆరోగ్య సంరక్షణ అందిస్తున్నామన్నారు. పిఎం ఆవాస్ యోజన ద్వారా పేదలకు గృహనిర్మాణం, జల్ జీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికి సురక్షితమైన తాగునీరు, పిఎం కిసాన్ సమ్మాన్ ద్వారా రైతులకు స్వల్పకాలిక రుణ సదుపాయం, పీఎం పోషణ్ అభియాన్ ద్వారా పాఠశాల విద్యార్థులకు పౌష్టికాహారం, దీన్ దయాళ్ అంత్యోదయ యోజన ద్వారా జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్ కింద పేదరిక నిర్మూలన వంటి కార్యక్రమాలు అమలు చేస్తున్నామని వివరించారు. అలాగే పిఎం ఉజ్వల యోజన కింద నిరుపేద మహిళలకు ఉచిత గ్యాస్ కనెక్షన్లు, పిఎం గరీబ్ కళ్యాణ్ అన్న యోజన ద్వారా లబ్ధిదారులకు నెలకు ఐదు కిలోల ఉచిత ఆహార ధాన్యాలు అందించడం, పిఎం భారతీయ జన ఔషధి పరియోజన ద్వారా జనరిక్ మందులను తక్కువ ధరకు అందిస్తున్నామని తెలిపారు. పిఎం స్వామిత్వ ద్వారా గ్రామాల సర్వే, గ్రామీణ ప్రాంతాల్లో అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో మ్యాపింగ్ చేస్తున్నామన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, పౌరసంఘాల సభ్యులందరూ భారత ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ ప్రతిష్టాత్మక కార్యక్రమాలపై అర్హులందరికీ అవగాహన కల్పించాలని, వివిధ అవుట్ రీచ్ కార్యక్రమాల కింద అందించే ప్రయోజనాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తొలుత కేంద్ర సంక్షేమ పథకాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించేందుకు వికసిత్ భారత్ సంకల్పయాత్ర డిజిటల్ ప్రచార వాహనానికి గవర్నర్ పచ్చజెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కేంద్ర ప్రభుత్వ పథకాల స్టాల్స్‌ను గవర్నర్ పరిశీలించారు. అనంతరం వికసిత్ భారత్ సంకల్పయాత్ర ప్రతిజ్ఞ చేయించారు. ప్రధాన మంత్రి మోడీ రికార్డెడ్ వీడియో సందేశాన్ని ఎల్ఇడి స్క్రీన్ ద్వారా అందరూ వీక్షించారు.

ఆయా రంగాల్లో ప్రతిభ కనబరిచిన వారికి సత్కారం

రసాయన ఎరువులు, పురుగుమందులు వాడకుండా కేవలం సాంప్రదాయ జీవన ఎరువులు వినియోగించి మంచి దిగుబడులు సాధిస్తున్న ఆదర్శ రైతు చల్లా సత్యనారాయణగౌడ్(రాయన్నపాలెం) పొదుపు సంఘాల్లో విజయవంతమైన సభ్యురాలిగా ఉన్నత ప్రగతి సాధించిన కొవ్వలికి చెందిన శీలం నాగదుర్గను, స్వచ్ఛ సంకల్పం అమల్లో విశేష కృషిచేస్తున్న గోపన్నపాలెం సర్పంచి కోటి నాగమల్లేశ్వరమ్మను గవర్నరు సత్కరించి మెమొంటోలు అందించారు.

ఈ సందర్భంగా వివిధ పాఠశాలల విద్యార్థులు, వీరమళ్ల సత్యనారాయణ బుర్రకథ బృందం ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. గోపన్నపాలెం వ్యాయామ పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రదర్శించిన స్కిట్ ప్రకృతిని పరిరక్షించుకోవడంపై అందరినీ ఆలోచింపచేసింది. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ గంటా పద్మశ్రీ, దెందులూరు ఎంఎల్‌ఎ కొఠారు అబ్బయ్యచౌదరి, గృహనిర్మాణశాఖ స్పెషల్ సెక్రటరీ మహ్మద్ దివాన్ మైదీన్, కలెక్టర్ ప్రసన్న వెంకటేష్, జెసి బి.లావణ్యవేణి, ఎస్‌పి డి.మేరీప్రశాంతి, డిఆర్‌ఒ ఎం.వెంకటేశ్వర్లు, ఏలూరు ఆర్‌డిఒ ఎన్ఎస్‌కె.ఖాజావలి, డిపిఒ తూతిక శ్రీనివాస విశ్వనాథ్, జెడ్‌పి సిఇఒ సుబ్బారావు, డ్వామా పీడీ ఎ.రాము, డిఆర్‌డిఎ పీడీ విజయరాజు, జిల్లా వ్యవసాయశాఖ అధికారి రామకృష్ణ, హౌసింగ్ పీడీ కె.రవికుమార్, ఉద్యానశాఖ డిడి రామ్మోహన్‌రావు, డిఇఒ శ్యామ్‌సుందర్, డిఎంహెచ్ఒ శర్మిష్ట, ఐసిడిఎస్ పీడీ కె.పద్మావతి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

లారీ ఢీకొని ఇద్దరు దుర్మరణం

ప్రజాశక్తి - మొగల్తూరు

ఘటనా స్థలంలో మృతి చెందిన వ్యక్తులు

ట్రక్కు ఆటోను లారీ ఢీకొన్న ఘటనలో ఇద్దరు వ్యక్తులు మృతి చెందిన సంఘటన మండలంలోని జాతీయ రహదారిపై దారతిప్ప వద్ద సోమవారం అర్ధరాత్రి జరిగింది. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. ఉండ్రాజవరం మండలం వెలగదుర్రు గ్రామానికి చెందిన యల్లమిల్లి రవికుమార్ (30), పొలిమాటి శ్రీను(40) కోడిపుంజులు ఉంచేందుకు తయారు చేసి ఐరన్ గాబుల వ్యాపారం చేస్తూ జీవిస్తున్నారు. ఈ వ్యాపారానికి సంబంధించి సోమవారం సాయంత్రం వెలగదుర్రు నుండి రేపల్లెకు ట్రక్కు ఆటోలో బయలుదేరారు. దారతిప్ప వద్దకు మండపేట వైపు వెళు తున్న లారీ ఆటోను బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న రవికుమార్, శ్రీను అక్కడికక్కడే మృతిచెందారు. ఆటో డ్రైవర్ వీరబాబుకు తీవ్ర గాయాలయ్యాయి. అతన్ని మెరుగైనవైద్యం నిమిత్తం ఏలూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుల కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ ఎం.వీరబాబు తెలిపారు.

గుండెపోటుతో కౌలురైతు మృతి

ప్రజాశక్తి - పాలకొల్లు రూరల్

మృతి చెందిన పెద్దిరాజు

పాలకొల్లు మండలం కాపవరం గ్రామానికి చెందిన కౌలు రైతు గెడ్డం పెద్దిరాజు (55) గుండెపోటుతో సోమవారం రాత్రి మృతి చెందాడు. తుపాను కారణంగా పంట మొత్తం కుళ్లిపోవడంతో చలించిపోయి గుండెపోటుకు గురై పొలం వద్దే పెద్దిరాజు ప్రాణాలు విడిచాడు. అతని కుటుంబాన్ని వైసిపి పాలకొల్లు ఇన్‌ఛార్జి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) పరామర్శించారు. ప్రభుత్వం అండగా ఉంటుందని, ప్రభుత్వ సాయం అందుతుందని భరోసా కల్పించారు. పరామర్శించిన వారిలో మాజీ డిసిఎంఎస్ ఛైర్మన్ యడ్ల తాతాజీ, పాలపర్తి నాగేశ్వరరావు, చిన్ను విజయ్, కృపానంద్ ఉన్నారు.

ధాన్యం కొనుగోలును వేగవంతం : ఆర్‌డిఒ

ప్రజాశక్తి - ఆచంట (పెనుమంట్ర)

రైతు భరోసా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని నరసాపురం ఆర్‌డిఒ అచ్యుత అంబరీష్ అధికారులను ఆదేశించారు. మంగళవారం వెలగలేరు, ఆలమూరు, భట్లమగుటూరు గ్రామాల్లో రహదారి పక్కన ధాన్యం రాసులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్‌డిఒ మాట్లాడుతూ రైతు భరోసా కేంద్రాల్లోని సిబ్బంది రైతుల నుంచి ధాన్యం సేకరణ వేగవంతం చేయాలని సూచించారు. ఇప్పటికే మండలంలో రైతుల నుంచి 9 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు తెలిపారు. ఇకపై రైతులు కోసుకుని, భద్రపర్చుకున్న ధాన్యం వెంటనే సిబ్బంది కొనుగోలు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ దండు అశోక్‌వర్మ, ఎఒ ఎ.జ్యోషిల, ఎఇఒ సత్యనారాయణ, వివిఎ, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

రైతులు అధైర్య పడొద్దు : ఎంఎల్‌ఎ

ఆచంట: రైతులు అధైర్య పడొద్దని, కష్టకాలంలో వైసిపి ప్రభుత్వం అందరికీ అండగా ఉంటుందని ఎంఎల్‌ఎ చెరుకువాడ శ్రీ రంగనాథరాజు అన్నారు. వల్లూరులో మిచౌంగ్ తుపాను ప్రభావిత ప్రాంతాల్లో మంగళవారం ఆయన పర్యటించారు. నష్టపోయిన రైతులతో మాట్లాడి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూర్తిస్థాయిలో నష్టం వివరాలను తెలుసుకునేందుకు క్షేత్రస్థాయిలో సర్వే చేయాలని అధికారులను ఆదేశించామన్నారు. పూర్తిస్థాయిలో వరి దెబ్బతినే పరిస్థితి ఏర్పడిందన్నారు. ముఖ్యమంత్రి తుపాన్ ప్రభావిత ప్రాంతాల పరిస్థితులను సమీక్షిస్తున్నారని తెలిపారు. ఆయన వెంట సర్పంచి ఛాంబర్ అధ్యక్షులు సుంకర సీతారాం, ఎఎంసి ఛైర్మన్ చిల్లే లావణ్య, వైస్ ఛైర్మన్ గుబ్బల వీరబ్రహ్మం, సొసైటీ ఛైర్మన్ నారిన బాబు పాల్గొన్నారు.

రైతులతో మాట్లాడుతున్న ఎంఎల్‌ఎ శ్రీరంగనాథరాజు

పట్టణాల్లో త్వరలో బ్లూకోట్స్ : డిఐజి

ప్రజాశక్తి - పాలకొల్లు

పట్టణ పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేస్తున్న డిఐజి

పాలకొల్లు వంటి పట్టణాల్లో ఈవ్ టీజింగ్, ట్రాఫిక్ నియంత్రణకు బ్లూకోట్స్ వంటి వాహనాలతో పోలీసులు గస్తీ తిరిగే విధంగా చేస్తామని ఏలూరు రేంజ్ డిఐజి జివిజి అశోక్ కుమార్ చెప్పారు. ఆయన మంగళవారం పాలకొల్లు పట్టణ పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పోలీస్ ఎస్ఐ రిక్రూట్మెంట్ జరుగుతోందన్నారు. త్వరలో కానిస్టేబుల్ నియామకాలు జరిగాక తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలో పోలీసులు గంజాయి నియంత్రణకు ఉక్కుపాదం మోపడంతో కేసులు తగ్గాయని చెప్పారు. తరువాత స్టేషన్‌లో నేరస్తుల రికార్డులను పరిశీలించారు. ఆయనతో పాటు జిల్లా ఎస్‌పి యు.రవిప్రకాష్, నరసాపురం ఇన్‌ఛార్జి డిఎస్‌పి, పట్టణ, రూరల్ సిఐలు డి.రాంబాబు, కుడుపూడి సతీష్, సర్కిల్‌లోని ఎస్ఐలు పాల్గొన్నారు. అనంతరం ఆయన క్షీరా రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్నారు.

మొగల్తూరు: సైబర్ నేరాల నివారణకు ప్రత్యేక కార్యాచరణను రూపొందించి 1930 టోల్ ఫ్రీ నంబర్‌ను ఏర్పాటు చేసినట్టు ఏలూరు రేంజ్ డిఐజి జివిజి అశోక్‌కుమార్ తెలిపారు. మంగళవారం సాయంత్రం మొగల్తూరు పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన ఆయన విలేకరులతో మాట్లాడారు. ఇటీవల కాలంలో సైబర్ నేరాగాళ్లతో చాలా మంది డబ్బులు పోగొట్టుకుంటున్నారన్నారు. నేరం జరిగిన 2 గంటల్లోపు ఫిర్యాదు చేస్తే త్వరితగతిన పరిష్కారం జరిగేందుకు వీలుంటుందన్నారు. ఆరు జిల్లాల్లో ప్రతి స్టేషన్‌లో సైబర్ నేరాలకు సంబంధించి ఇద్దరు సిబ్బందికి శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. ఈ ఏడాదిలో 343 కేసులు నమోదైనట్లు ఎస్ఐ ఎం.వీరబాబు తెలిపారు. అనంతరం మొగల్తూరు పోలీస్ కోటర్స్ పరిశీలించారు. ఆయన వెంట సిఐలు గోవిందరాజు, శ్రీనివాస యాదవ్, ఎస్ఐలు ఎం.వీరబాబు, గురవయ్య సిబ్బంది ఉన్నారు.

14,15 తేదీల్లో ఆశా వర్కర్ల ధర్నా

ప్రజాశక్తి - భీమవరం రూరల్

ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈనెల 14, 15 తేదీల్లో జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే 36 గంటల ధర్నాను జయప్రదం చేయాలని ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు లారెన్స్ కుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం గొల్లవానితిప్ప పిహెచ్ మెడికల్ ఆఫీసర్‌కు తుందుర్రు పిహెచ్‌ఎన్‌కి వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా లారెన్స్ కుమార్ మాట్లాడుతూ ఆశా వర్కర్లకు కనీస వేతనాలు చెల్లించాలని, పనిభారం తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో ఆశా వర్కర్లు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దీపిక విమలకుమారి, సిఐటియు మండల కార్యదర్శి ఇంజేటి శ్రీనివాస్ పాల్గొన్నారు.

పెనుగొండ: ఆశా వర్కర్లకు కనీస వేతనాలు చెల్లించాలని, పని భారం తగ్గించాలని కోరుతూ ఈ నెల 14, 15 తేదీల్లో జిల్లా కలెక్టరేట్ వద్ద 36 గంటల ధర్నా నిర్వహిస్తామని ఆశా వర్కర్ల లీడర్ కంకిపాటి లక్ష్మీకుమారి తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం సిద్ధాంతం పిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్ పావనికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా లక్ష్మీ కుమారి మాట్లాడుతూ ఆశాలకు కనీస వేతనాలు ఇవ్వాలని, కమ్యూనిటీ హెల్త్ వర్కర్లను ఆశాలుగా మార్పు చేయాలని డిమాండ్ చేశారు. ముందుగా ఆశా వర్కర్ల డిమాండ్లతో కూడిన పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి ఎస్.వెంకటేశ్వరరావు, ఆర్.వెంకటేష్, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

ఏర్పాట్లను పరిశీలిస్తున్న ప్రభుత్వ విప్, ఎంఎల్‌ఎ గ్రంధి శ్రీనివాస్

19న భీమవరంలో సిఎం జగన్ పర్యటన

ఏర్పాట్లు పరిశీలించిన ఎంఎల్‌ఎ గ్రంధి శ్రీనివాస్

భీమవరం రూరల్: ఈ నెల 19వ తేదీన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి భీమవరంలో పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎంఎల్‌ఎ గ్రంధి శ్రీనివాస్ మంగళవారం ఏర్పాట్లను పరిశీలించారు. వాస్తవానికి ఈ నెల 12వ తేదీన ముఖ్యమంత్రి పర్యటన ఖరారైంది. అయితే భారీ వర్షాల నేపథ్యంలో బహిరంగ సభ నిర్వహించే ప్రాంతం అనుకూలంగా లేకపోవడంతో సిఎం పర్యటన రద్దయ్యింది. అయితే ఈ పర్యటన ఈ నెల 19న జరగనుంది. ఇదే వేదిక నుంచి జగనన్న విద్యా దీవెన నిధులను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విడుదల చేయనున్నారు. ఎంఎల్‌ఎ వెంట వైసిపి యువత నాయకులు గ్రంధి రవితేజతో పాటు పార్టీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

సిఎం పర్యటన ఏర్పాట్లను వేగవంతం చేయాలి : జెసి

భీమవరం : భీమవరంలో ముఖ్యమంత్రి జగన్ పర్యటించనున్నారని, ఈ నేపథ్యంలో పర్యటన ఏర్పాట్లను వేగవంతం చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.రామ్‌సుందర్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక బైపాస్ రోడ్డులోని గ్రంధి వెంకటేశ్వరరావు ప్రభుత్వ జూనియర్ కళాశాల వెనుక లేఔట్‌లో సభావేదిక, లూథరన్ హైస్కూలు గ్రౌండ్‌లో హెలీప్యాడ్ ప్రాంతాన్ని జెసి అధికారులతో కలిసి పరిశీలించారు. సభాస్థలి, హెలీప్యాడ్‌కు సంబంధించి మ్యాప్‌లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. సభావేదిక, హెలీప్యాడ్ స్థలాల్లో మిగిలి ఉన్న వర్షపునీటిని తోడించి, నేలను చదును చేయాలన్నారు. వాహనాల పార్కింగ్, బారికేడ్ల ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. శాఖల వారీగా కేటాయించిన పనులు అంత్యంత బాధ్యతతో సమన్వయంతో పనిచేసి సకాలంలో పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఒ కె.శ్రీనివాసులురాజు, జిల్లా ఆర్అండ్‌బి శాఖ అధికారి బి.లోకేశ్వరరావు, పురపాలక సంఘం కమిషనర్ ఎం.శ్యామల పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించండి

జిల్లావ్యాప్తంగా అంగన్‌వాడీల సమ్మె

తాడేపల్లిగూడెంలో...

తమ సమస్యలు పరిష్కరించాలని జిల్లావ్యాప్తంగా అంగన్‌వాడీలు సమ్మె చేపట్టారు. అంగన్‌వాడీ కేంద్రాలకు తాళాలు వేసి నిరసన తెలిపారు. సిఐటియు, సిపిఎం, టిడిపి, జనసేన పార్టీలు మద్దతు తెలిపాయి. కనీస వేతనం రూ.26 వేలు అందించాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యూటీ అమలు చేయాలని, మినీ సెంటర్లను మెయిన్ సెంటర్‌గా మార్పు చేయాలని డిమాండ్ చేశారు.

ప్రజాశక్తి - భీమవరం

భీమవరం మండల పరిషత్ కార్యాలయం సమీపంలో అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సమ్మె పోరాటం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి డి.కల్యాణి మాట్లాడారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ కనీసం రూ.ఐదు లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఐసిడిఎస్‌కు నిధులు తగ్గించడం ద్వారా లబ్ధిదారులకు తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. అంగన్‌వాడీ కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు బి.వాసుదేవరావు. ఇంజేటి శ్రీనివాస్, అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ నాయకులు పి.విజయలక్ష్మి, జివి.దుర్గ, మంగతాయారు, సావిత్రి, మేరీ గ్రేస్, మెడికల్ రిప్స్ నాయకులు ఎస్.శిరీష్, ఎం మునియా పాల్గొన్నారు.

ఉండి : సిఐటియు ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో అంగన్‌వాడీలు సమ్మెకు దిగారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీలు చైతన్య, కుసుమ, ఝాన్సీ మాట్లాడారు. మండలంలోని అంగన్‌వాడీలు, హెల్పర్లు చేస్తున్న సమ్మెకు మద్దతుగా సిఐటియు మండల అధ్యక్షులు ధనికొండ శ్రీనివాస్, నాయకులు రామకూరి వెంకటరత్నం, కట్టా రవి పాల్గొన్నారు.

గణపవరం : స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో సమ్మె ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభకు అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి ఎండి హసీనాబేగం అధ్యక్షత వహించగా సిఐటియు మండల కార్యదర్శి పి.గోవిందు మాట్లాడారు. సభలో అంగన్‌వాడీ వర్కర్స్ హెల్పర్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కె.ఝాన్సీలక్ష్మి, సిఐటియు మండల అధ్యక్షులు ఎం.పెంటారావు, అంగన్‌వాడీ నాయకురాలు బి.రామకోటి వెంకటలక్ష్మి, కెవి.మహాలక్ష్మి, జయలక్ష్మి, ఎస్.లక్ష్మి పాల్గొన్నారు.

పాలకొల్లు : సిఐటియు ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ నేతలు శ్రీదేవి, నాగలక్ష్మి, సత్యవతి, ఝాన్సీ, పద్మావతి, రూతు, ఎ.లక్ష్మీదుర్గ, పి.ధనలక్ష్మి, సిఐటియు జిల్లా కోశాధికారి జవ్వాది శ్రీనివాస్, పురుషోత్తం పాల్గొన్నారు.

అత్తిలి : స్థానిక తహశీల్దార్ కార్యాలయం సిఐటియు ఆధ్వర్యంలో నిరవధిక సమ్మె చేపట్టారు. యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి బి.గోపీమూర్తి సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రాజా రామ్మోహనరాయ్, సిఐటియు, కౌలు రైతు సంఘ నాయకులు కేతా గోపాలన్, వ్యవసాయ కార్మిక సంఘ నాయకులు చినవీరభద్రం, సిఐటియు మండల కార్యదర్శి ధర్మేంద్ర, యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి అప్పలరాజులు, అంగన్‌వాడీ నాయకులు తులసి, మాధవి, దీపికా, దుర్గాదేవి, సత్యవతి పాల్గొన్నారు.

మొగల్తూరు : మొగల్తూరులో సిఐటియు ఆధ్వర్యంలో నిరవధిక సమ్మె చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు తెలగంశెట్టి సత్యనారాయణ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జి.పెద్దింట్లు, కె.సీత, డి.నాగలక్ష్మి, ఆర్.రేఖ శాంభవి, ఎం.ప్రియదర్శిని, కె.కామాక్షి పాల్గొన్నారు.

పోడూరు : స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ లీడర్ పీతల రాజమణి మట్లాడారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కౌన్సిల్ సభ్యులు పిల్లి

ఆచంటలో...

ప్రసాద్, మండల అధ్యక్షులు వెంకట్రావు, సెక్టార్ లీడర్లు రాయుడుకుమారి, జక్కంసెట్టి ఉమాదేవి పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెం : స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద తాడేపల్లిగూడెం మండలం, పట్టణ అంగన్‌వాడి వర్కర్లు, హెల్పర్లు తమ సమస్యలు పరిష్కరించాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కె.ఝాన్సీలక్ష్మి మాట్లాడారు. ఈ సమ్మెకు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కండెల్లి సోమరాజు మద్దతు, సిఐటియు నాయకులు గొన్నాబత్తుల నాగేశ్వరరావు, బి.లక్ష్మీనారాయణ, చేతి వృత్తిదారుల సంఘం జిల్లా కన్వీనర్ మడక రాజు మద్దతు తెలిపారు. అనంతరం అక్కడనుండి ప్రదర్శనగా పోలీస్ హైల్యాండ్ వెళ్లి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ విగ్రహానికి వినతిపత్రం అందించారు.

ఆచంట : పెనుమంట్ర మండలంలో అంగన్‌వాడీ కేంద్రాలను మూసివేసి సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు కె.రాజారామ్మోహన్‌రాయ్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి సుబ్బరాజు, అంగన్‌వాడీలు పాల్గొన్నారు. ఆచంట కచేరి సెంటర్‌లో సిఐటియు ఆధ్వర్యంలో నిరాహార దీక్షలు చేపట్టారు. అంగన్‌వాడీ కార్యకర్తలకు సిపిఎం మండల కమిటీ సభ్యులు, పి.మోహన్‌రావు, సిర్రా నరసింహమూర్తి, కుసుమే జయరాజు, నేతలు తలుపూరి బుల్లబ్బాయి, తోటపల్లి సత్యనారాయణ, మన్నే బ్రహ్మయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు దాసిరెడ్డి కోటేశ్వరరావు, సిపిఐ జిల్లా ఏరియా నాయకులు శారా జోషి సంఘీభావం తెలిపారు. సిఐటియు మండల

భీమవరంలో...

తణుకు రూరల్‌లో..

కార్యదర్శి వద్దిపర్తి అంజిబాబు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షురాలు వైట్ల ఉషారాణి, కార్యకర్తలు మైలే విజయలక్ష్మి, బి.రాణి, సత్యవతి, నాగలక్ష్మి, శ్రీదేవి, బేబీరాణి, పద్మావతి, కమల, మల్లేశ్వరి పాల్గొన్నారు.

ఆచంట (పెనుమంట్ర) : స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో రిలే దీక్షలు ప్రారంభించారు. సిఐటియు మండలాధ్యక్ష, కార్యదర్శులు వాడపల్లి వెంకటరత్నం (గాంధీ), కోడే శ్రీనివాస ప్రసాద్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పెనుమంట్ర, ఆలమూరు, మార్టేరు సెక్టార్ లెటర్లు కె.సాయిమహాలక్ష్మి, మౌనిక, సరస్వతి, కార్యకర్తలు టిఎల్‌డి.భవాని, భాగ్యలక్ష్మి, శాంతి, శ్రీదేవి, రాజేశ్వరిలకు సిపిఎం మండల కార్యదర్శి కూసంపూడి సుబ్బరాజు సంఘీభావం తెలిపారు.

వీరవాసరం : స్థానికంగా అంగన్‌వాడీలు నిర్వహించిన నిరవధిక ధర్నాలో సిఐటియు జిల్లా నాయకులు ఎం.ఆంజనేయులు మాట్లాడారు. సమ్మెకు ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ జిల్లా నాయకులు పి.నాగరత్నం, సత్యవతి, నిర్మల, లక్ష్మి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అంగన్‌వాడీ వర్కర్స్ హెల్పర్స్ పాల్గొన్నారు.

పెంటపాడు : తహశీల్దార్ కార్యాలయం వద్ద అంగన్‌వాడీలు నిరవధిక సమ్మె చేశాకరు. సమ్మెకు ఆర్.అనురాధ, జి.జయలక్ష్మి, వి.కనకమహాలక్ష్మి, సిహెచ్.శ్రీదేవి నాయకత్వం వహించారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు రంగారావు, నాయకులు చిర్ల పుల్లారెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, టీచర్స్, హెల్పర్స్ కె.మంగతాయారు, టి.వెంకటలక్ష్మి, వరలక్ష్మి, నాగమణి, శిరీష, ఝాన్సీలక్ష్మి, విజయలక్ష్మి, గాయత్రి, గంగా భవాని, హైమావతి పాల్గొన్నారు.

పెనుగొండ : పెనుగొండ పంచాయతీ పార్కు వద్ద నిర్వహించిన సమ్మెలో అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ పెనుమంట్ర ప్రాజెక్టు లీడర్ కె.తులసి మాట్లాడారు. తొలుత డాక్టర్ బిఆర్.అంబేద్కర్, డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహాలకు పూలమాలలు వేశారు. సమ్మెను సిఐటియు మండల అధ్యక్షుడు నాగిశెట్టి గంగారావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సెక్టార్ లీడర్లు పిడి పరమేశ్వరి, నాగలక్ష్మి, హైమా, భారతి, అరుణకుమారి హెల్పర్లు పాల్గొన్నారు.

పాలకోడేరు : అంగన్‌వాడీల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదని, ప్రభుత్వం తీరు మార్చుకోకపోతే రానున్న ఎన్నికల్లో తిరోగమనం తప్పదని సిఐటియు జిల్లా అధ్యక్షులు జెఎన్‌వి.గోపాలన్ హెచ్చరించారు. పాలకోడేరు తహశీల్దార్ కార్యాలయం ఎదురుగా అంగన్‌వాడీలు నేలపై బైఠాయించి నిరసన తెలియజేసి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా గోపాలన్ మాట్లాడారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయ జూనియర్ అసిస్టెంట్‌కు వినతి పత్రం అందించారు. వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు శేషపు ఆశ్రయ, పంచాయతీ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ నాయకులు కృష్ణంరాజు సమ్మెకు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకురాలు లారెన్స్‌కుమారి, విజయలక్ష్మి, విమల, తులసి, ఎం.విమల, హేమకుమారి, మరియమ్మ పాల్గొన్నారు.

కాళ్ల : స్థానిక తహశీల్దార్ కార్యాలయం సిఐటియు ఆధ్వర్యంలో వద్ద సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభకు సిఐటియు మండల అధ్యక్షులు గొర్ల రామకృష్ణ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో సంఘం కార్యదర్శి మండా సూరిబాబు, అంగన్‌వాడీ నాయకులు యడవల్లి చంద్రావతి, ఝాన్సీరాణి పాల్గొన్నారు.

నరసాపురం టౌన్ : నరసాపురం పట్టణం, మండలంలో అంగన్‌వాడీ కేంద్రాలకు తాళాలు వేసి సమ్మెలో పాల్గొన్నారు. అంబేద్కర్ సెంటర్‌లో సమ్మెకు సూచనగా టెంట్ వేసి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ముచ్చర్ల త్రిమూర్తులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ సంఘాల నాయకులు జె.శ్రీలక్ష్మి రజనీ నిర్మాలకుమరి, జి.రాజేశ్వరి, జి.వెంకటలక్ష్మి, బి.నాగలక్ష్మి, ప్రేమకుమరి, రాజేశ్వరి, రత్నకుమారి, ఎ.నీలిమ, వి.కృష్ణవేణి, ఎస్.ఉమ, సిఐటియు నాయకులు పొన్నాడ రాము, సత్యనారాయణ పాల్గొన్నారు.

తణుకు రూరల్ : స్థానిక ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయం వద్ద నిర్వహించిన సమ్మెలో భాగంగా సిఐటియు ఆధ్వర్యంలో నిరసన, సొసైటీ రోడ్డు నుంచి వెంకటేశ్వర, గవర్నమెంట్ హాస్పిటల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. సిఐటియు జిల్లా కార్యదర్శి పివి.ప్రతాప్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు రంగారావు, జె.జ్యోతి, జిఎం.రాజకుమారి, ఎం.జ్యోతి, వసంత, మణిమాలతీ, ప్రమీల, శ్వేత, భారతి, ధనలక్ష్మి, ఝాన్సీ, రాణి, రజని, కనకదుర్గ, ఉషారాణి, ప్రశాంతి, అంజవతి, రామలక్ష్మి, సావిత్రి, మధు షీలా, విమల, మహాలక్ష్మి, రేఖ లక్ష్మిసుజాత, ఎం.చిన్ని పాల్గొన్నారు.

పాలకొల్లు : అంగన్‌వాడీ టీచర్లు, ఆయాల న్యాయ పోరాటానికి టిడిపి, జనసేన కూటమి అండగా ఉంటుందని ఎంఎల్‌ఎ నిమ్మల రామానాయుడు చెప్పారు. సేవాభావంతో పనిచేస్తున్న అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలకు కనీస వేతన చట్టం ప్రకారం ప్రభుత్వం జీతాలు పెంచాలని ఎంఎల్‌ఎ అన్నారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద అంగన్వాడీ టీచర్లు, ఆయాలు చేపట్టిన ఆందోళన కార్యక్రమానికి ఆయన మద్దతు తెలిపారు.

ఆకివీడు : స్థానిక దొరగారు చెరువుగట్టున మహాత్మా గాంధీ విగ్రహం వద్ద నిరసన దీక్ష కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని సిఐటియు పట్టణ కార్యదర్శి కె.తవిటినాయుడు ప్రారంభించి మాట్లాడారు. అంగన్‌వాడీ అసోసియేషన్ నాయకులు కె.కృష్ణవేణి, యు.సీతామహాలక్ష్మి, కె.హిరాణిదేవి, ఎ.రమాకుమారి, ఆర్.దుర్గాదేవి, జి.పైడేశ్వరి, పి.శివలక్ష్మి పాల్గొన్నారు.

యలమంచిలి : యలమంచిలి సెంటర్‌లో మహాధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి దేవ సుధాకర్ మాట్లాడారు.

ఇరగవరం : స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో అంగన్‌వాడీలు నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారామ్మోహన్‌రాయ్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మహిళా జిల్లా కన్వీనర్ అడ్డగర్ల అజయ్‌కుమారి, సిఐటియు నాయకులు కామన మునిస్వామి పాల్గొన్నారు.

ఆరోగ్యశ్రీ సేవలందిస్తున్న ఆసుపత్రుల్లో పర్యవేక్షణ

ప్రజాశక్తి వార్తకు స్పందన

ప్రజాశక్తి - తణుకు రూరల్

ఆపిల్ ఆసుపత్రిలో వైద్యులు 'ఆరోగ్య శ్రీ ఉన్నా డబ్బు వసూలు' చేస్తున్నారని ఈ నెల పదో తేదీన ప్రజాశక్తిలో ప్రచురితమైన కథనానికి వైఎస్ఆర్ ఆరోగ్య శ్రీ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ కీర్తి మంగళవారం తణుకులోని పలు ఆరోగ్యశ్రీ సేవలందిస్తున్న ఆసుపత్రులను పర్యవేక్షించారు. తణుకు రైల్వేస్టేషన్ రోడ్డులోని ఆపిల్ ఆసుపత్రిలో తేతలి గ్రామానికి చెందిన ఎస్.తులసీమహాలక్ష్మి ఆరోగ్యశ్రీ సేవలు పొంది ఆమె నుంచి ఆసుపత్రి వైద్యులు రూ.5వేలు తీసుకుని బిల్లు ఇచ్చిన దానిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో ఉన్న ఆరోగ్యశ్రీ వార్డులో రోగుల వద్దకు వెళ్లి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అక్టోబరు నెలలో ఆరోగ్యశ్రీ శస్త్రచికిత్స చేయించుకున్న రోగి బంధువుల వద్ద నుంచి రూ.6వేలు తీసుకున్నారని బాధితుల నుంచి 104 డయల్ కి వచ్చిన ఫిర్యాదుపై మంగళవారం రూ.60వేలు జరిమాన విధించినట్లు డాక్టర్ కీర్తి తెలిపారు. ఈనెల ఆరో తేదీన ఎస్.తులసీమహాలక్ష్మి నుంచి రూ.5వేలు తీసుకున్న నేపథ్యంలో ఆసుపత్రి యాజమాన్యానికి నోటీసు ఇవ్వనున్నట్లు తెలిపారు.

తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు

ప్రజాశక్తి - గణపవరం

మండలంలోని సరిపల్లిలో రూ.30 లక్షల జల జీవన నిధులతో తాగునీటి సమస్య పరిష్కారమవుతుందని గ్రామ సర్పంచి చునుమూరి లక్ష్మీభవానిశివప్రసాద్ మంగళవారం తెలిపారు. ఇందిరమ్మ కాలనీ వడ్డిగూడెం ఎస్‌సి ఏరియాలో కొత్తగా పైపులైన్లు ఏర్పాటు చేసి ప్రజలకు తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు చెప్పారు. కొత్తగా పైపులైన్లు ఏర్పాటు చేసే సమయంలో తాగునీటి ఇబ్బందులు వచ్చినా ప్రజలు అర్థం చేసుకుని తమకు సహకరించాలని కోరారు. పైపులైన్ ఏర్పాటు పనులను గ్రామ కార్యదర్శి డి.రామాంజనేయులు, సిబ్బంది పర్యవేక్షించారు.

'ఆడుదాం ఆంధ్రా' కిట్లు అందజేత

ప్రజాశక్తి - పోడూరు

గ్రామీణ స్థాయిలోని క్రీడాకారుల ప్రతిభను వెలికి తీయడానికి సిఎం జగన్ ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం ప్రవేశ పెట్టారని జెడ్‌పిటిసి సభ్యులు గుంటూరి పెద్దిరాజు అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఆడుదాం ఆంధ్రా కిట్లను మండలంలోని గ్రామాల సర్పంచులకు ఎంపిపి సుమంగళితో కలిసి జెడ్‌పిటిసి సభ్యులు అందించారు.

ఎస్‌ఎస్‌ఎం డిగ్రీ విద్యార్థులకు ప్రశంస

ప్రజాశక్తి - పాలకొల్లు

విద్యార్థులను అభినందిస్తున్న యాజమాన్యం

ఆదికవి నన్నయ యూనివర్సిటీ రాజమహేంద్రవరంలో తొమ్మిదో తేదీ నుంచి 12వ తేదీ వరకు సౌత్ వెస్ట్ జోన్ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లో భాగంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో పాలకొల్లు ఎస్‌ఎస్‌ఎం ప్రభుత్వ కళాశాల విద్యార్థులు అద్భుతంగా నృత్యాలను ప్రదర్శించారు. యూనివర్సిటీ వారి ప్రశంసలను అందుకు న్నారు. విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి.రాజరాజేశ్వరి, వైస్ ప్రిన్సిపల్ టి.కృష్ణ, కల్చరల్ కమిటీ కన్వీనర్ డాక్టర్ వి.విజయలక్ష్మి, చరిత్ర అధ్యాపకులు కె.పార్థసారథి అభినందించారు.

'విద్యుత్ కనెక్షన్ తొలగించడం దారుణం'

ప్రజాశక్తి - ఆచంట

ఆచంట వేమవరం మాజీ సర్పంచి ఇంట్లో ఎవరూ లేని సమయంలో విద్యుత్ అధికారులు కరెంటు తొలగించడం కేవలం రాజకీయ కక్ష అని మాజీ సర్పంచి భర్త, టిడిపి ఎస్‌సి సెల్ రాష్ట్ర కార్యదర్శి కనపాల వెంకటేశ్వరరావు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ విద్యుత్ శాఖాధికారుల కక్షపూరిత నిర్లక్ష్య ధోరణితో తమ ఇంటికి విద్యుత్ తొలగించడం అన్యాయమని వాపోయారు. ఫీజు, కరెంటు ఛార్జీల్లో ఎటువంటి బకాయిలు లేకపోయినా ఇంట్లో ఎవరూ లేని సమయం చూసి, ఎటువంటి సమాచారం ఇవ్వకుండా సర్వీస్ వైర్ కట్ చేశారంటు ఫ్యానుకు టిడిపి కండువా వేసి నిరసన వ్యక్తం చేస్తూ విద్యుత్ అధికారులు సమాధానం చెప్పాలన్నారు. చీకటి గదిలో కొవ్వొత్తులు వెలిగించుకుని నిరసన తెలిపారు.

విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి

ప్రజాశక్తి - భీమవరం రూరల్

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎంఎల్‌ఎ గ్రంధి శ్రీనివాస్ అన్నారు. అండర్ 14 సెట్ జూనియర్ పెన్సిల్ స్టేట్ ఛాంపియన్‌షిప్ పోటీలు విజయనగరంలో ఈ నెల ఎనిమిదో తేదీ నుంచి పది వరకు నిర్వహించారు. ఈ పోటీల్లో భీమవరానికి చెందిన విద్యార్థులు ప్రతిభ కనబ ర్చా రు. విద్యార్థులను, కోచ్‌గా వ్యవహరించిన కృష్ణమోహన్‌ను గ్రంధి అభినందించారు.

పంట నష్టాలను నమోదు చేయండి

ప్రజాశక్తి - ఆకివీడు

గ్రామ, మండల వ్యవసాయ అధికారులు నీట మునిగిన పంట నష్టాలను సేకరించాలని జిల్లా వ్యవసాయ శాఖాధికారి ఎ.వెంకటేశ్వరరావు సూచించారు. మండలంలోని చినకాపవరంలో పంట కోత ప్రయోగాన్ని ఆయన మంగళవారం పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ నెల 18వ తేదీ నాటికి పంట నష్టాల లెక్కలు సేకరణ పూర్తి చేయాలన్నారు. 18వ తేదీ నుండి 22వ తేదీ వరకు అభ్యంతరాలు స్వీకరిస్తారన్నారు. అనంతరం చెరుకుమిల్లి పరిసరాల్లో పర్యటించి నష్టాలను అంచనా వేశారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ వ్యవసాయ సహాయ సంచాలకులు కెఎస్ఎస్.శ్రీనివాసరావు, వ్యవసాయ సాంకేతిక అధికారి ఎ.కృష్ణకాంత్, మండల వ్యవసాయ అధికారి కృష్ణమోహన్ పాల్గొన్నారు.

పలుచోట్ల వై ఎపి నీడ్స్ జగన్

ప్రజాశక్తి - ఆచంట (పెనుమంట్ర)

మండలంలోని ఓదూరులో సర్పంచి బుర్రా రవికుమార్ అధ్యక్షతన రాష్ట్రానికి జగనే ఎందుకు కావాలి కార్యక్రమం నిర్వహించారు. తెలుగు పార్టీ జెండా, గ్రామ అభివృద్ధి పనులు సమాచార బోర్డును ఆవిష్కరించారు.

'రానున్న ఎన్నికల్లో టిడిపిదే విజయం'

ప్రజాశక్తి - కాళ్ల


మాట్లాడుతున్న ఎంఎల్‌ఎ మంతెన

రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో సత్తా చాటి ప్రభుత్వంలో తెలుగుదేశం పార్టీ కీలక పాత్ర పోషిస్తుందని ఉండి ఎంఎల్‌ఎ మంతెన రామరాజు ధీమా వ్యక్తం చేశారు. ఏలూరుపాడులో టిడిపి, జనసేన పార్టీల ఐక్యతతో బాబుతో నేను ఇంటింటికి తెలుగుదేశం ఇంటింటికి మన రాంబాబు (భవిష్యత్తుకు గ్యారెంటీ) కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. పాదయాత్రగా ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేశారు.

నేరాలు - ఘోరాలు

పేకాటస్థావరంపై దాడి

ప్రజాశక్తి - ఉండి

మండలంలోని యండగండి గ్రామంలోని పశువుల రేవు వద్ద పేకాట స్థావరంపై ఉండి ఎస్‌ఐ ఎం.సూర్యనారాయణ తన సిబ్బందితో దాడి చేశారు. ఈ దాడిలో ఆరుగురిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.24,720 నగదును స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఇటీవల కాలంలో యండగండి, ఉనుదుర్రు, పాందువ్వ గ్రామాల్లో పేకాట, కోడిపందేల స్థావరాలపై పోలీసులు దాడులు చేస్తున్నప్పటికీ వాటిని అరికట్టడంలో పోలీస్ శాఖ విఫలమవుతుందని, వీటి నిర్వాహకులను అదుపులోకి తీసుకుని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

వ్యక్తి అదృశ్యంపై కేసు

ఉండి : వ్యక్తి అదృశ్యంపై ఉండి పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ఆకివీడు మండలం చినకాపవరం గ్రామానికి చెందిన కోళ్ల సురేష్ మహాదేవపట్టం గ్రామంలోని ఉండి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జొక్కా వెంకటేశ్వరరావు రొయ్యల చెరువుపై కాపలా పని చేస్తున్నాడు. ఈ క్రమంలో ఈ నెల ఏడో తేదీ రాత్రి ఏడు గంటల నుంచి సురేష్ కనిపించలేదని ఎఎంసి చైర్మన్ వెంకటేశ్వరరావు, సురేష్ తండ్రి వ్యవసాయ కూలి వీరాస్వామి ఉండి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఆయన ఫిర్యాదు మేరకు ఉండి ఎస్‌ఐ ఎం.సూర్యనారాయణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజా పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 83339 88814

నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

ప్రజాశక్తి - ఆచంట

భారీ వర్షాలకు దెబ్బతిన్న రైతాంగాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని మాజీ మంత్రి పితాని సత్యనారాయణ డిమాండ్ చేశారు. భారీ వర్షాలకు మండలంలోని పెనుమంచిలిలో దెబ్బతిన్న చేలను మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నష్టపోయిన రైతులకు ఆర్థిక సాయంతో పాటు ఇన్‌పుట్ రాయితీ, ఇన్సూరెన్స్ చెల్లించాలని కోరారు.

తణుకు : మిచౌంగ్ తుపాను వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోవాలని టిడిపి ప్రత్యేక కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. నియోజకవర్గంలోని భారీ వర్షాల వల్ల దెబ్బతిన్న వరి పంటను ఆయా గ్రామాల్లో టిడిపి ప్రత్యేక కమిటీ మంగళవారం పరిశీలించింది. ఈ సందర్భంగా మాజీ ఎంఎల్‌సి అంగర రామ్మోహన్‌రావు, తాడేపల్లిగూడెం నియోజకవర్గ ఇన్‌ఛార్జి కొలవల బాబ్జి, తణుకు నియోజకవర్గ పరిశీలకులు దాసరి శ్యామ్ చంద్రశేషు, మాజీ ఎంఎల్‌ఎ రాధాకృష్ణ మాట్లాడారు. నష్టపోయిన రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

ఆర్‌టిసి కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి - తణుకు

ఆర్‌టిసి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నేషనల్ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు స్థానిక ఆర్‌టిసి డిపో గ్యారేజ్ వద్ద కార్మికులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిపో ఛైర్మన్ టిఎస్.రావు మాట్లాడుతూ 2017 నుంచి కార్మికులకు రావాలిస్న డిఎ, ఏరియస్ పెండింగ్ బకాయిలు చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిపో సెక్రటరీ బివిఎన్.సుబ్బారావు, అసోసియేషన్ సభ్యులు కె.దుర్గారావు, ఎస్.వెంకటేశ్వర్లు, పిఎ.సత్యనారాయణ, బి.శేఖర్, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

జగనన్న కాలనీల్లో మౌలిక వసతులు

ప్రజాశక్తి - భీమవరం రూరల్

జగనన్న కాలనీల్లో పూర్తిస్థాయిలో అన్ని మౌలిక వసతులను కల్పిస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎంఎల్‌ఎ గ్రంధి శ్రీనివాస్ అన్నారు. పట్టణంలో మంగళవారం పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన శంకుస్థాపనలు చేశారు. రూ.1.95 కోట్లతో వేంద్ర కాలువ వెంబడి విస్సాకోడేరు వంతెన వద్ద నుంచి జగనన్న కాలనీ పైపులు చెరువు వరకు నిర్మించే బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. అనంతరం రూ.9 లక్షలతో నిర్మించే మారుతి నగర్ ఎంట్రెన్స్ నుంచి రజకులు కమ్యూనిటీ హాలు వరకు సీసీ డ్రెయిన్ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీలో ఇప్పటికే విద్యుత్ సౌకర్యాన్ని కల్పించామని, ప్రత్యేకంగా ఒక సబ్ స్టేషన్ కూడా నిర్మిస్తున్నామని తెలిపారు.

పెద్దిరాజు కుటుంబాన్ని ఆదుకోవాలి

ప్రజాశక్తి - పాలకొల్లు రూరల్

చేతికి అందాల్సిన వరి పంట పూర్తిగా ముంపు పాలైన పరిస్థితిని చూసి ఆందోళనతో పొలం వద్ద గుండెపోటుతో మృతి చెందిన దళిత కౌలు రైతు గెడ్డం ప్రభాకరరావు (పెద్దిరాజు) కుటుంబానికి ప్రభుత్వం రూ.5 లక్షలు నష్టపరిహారం ఇవ్వాలని పాలకొల్లు ఎంఎల్‌ఎ నిమ్మల రామానాయుడు డిమాండ్ చేశారు. మండలంలోని కాపవరం గ్రామానికి చెందిన పెద్దిరాజు సమీప గొల్లవాని చెరువు ప్రాంతంలో వరి పొలం కౌలుకు తీసుకుని అప్పుచేసి పెట్టుబడి పెట్టాడు. చేతికి అందాల్సిన సమయంలో తుపాను ముంపుతో పూర్తిగా ధ్వంసం కావడంతో ఆందోళనతో ఆ పొలం వద్ద కౌలు రైతు పెద్దిరాజు గుండెపోటుతో మృతి చెందాడు. మంగళవారం ఎంఎల్‌ఎ నిమ్మల రామానాయుడు పొలాన్ని పరిశీలించారు. అనంతరం పెద్దిరాజు ఇంటికి వెళ్లి అతని మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అతని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మట్టి ఖర్చు నిమిత్తం రూ.30 వేలు తక్షణ సాయంగా అందించారు. టిడిపి నాయకులు అంగర చిన్న, పెనుమత్స సాయిరాజు, శ్రీనురాజు, గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు ఉన్నారు.

పాలకొల్లు : పెద్దిరాజు కుటుంబాన్ని ఆదుకోవాలని కౌలురైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడిశెట్టి రామాంజనేయులు కోరారు. బాధిత కుటుంబాన్ని ఆయన మంగళవారం పరామర్శించారు. ఆయనతో పాటు సంఘం జిల్లా నాయకులు బొంతు శ్రీనివాసరావు ఉన్నారు.

ఘనంగా కార్తీక వనసమారాధనలు

ప్రజాశక్తి - నరసాపురం టౌన్

పట్టణంలో 22వ వార్డు పిల్ల కాలువ గట్టు మామిడితోటలో నరసాపురం మున్సిపాలిటీ ఉద్యోగులు, సచివాలయాల సిబ్బంది, వాలంటీర్లు కార్తీక మాసం చివరి రోజు సందర్భంగా ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస్ వేణు గోపాలకృష్ణ, రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అనంతరం వివిధ ఆటల పోటీల్లో నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులను అందించారు.

కాళ్ల : నాయీ బ్రాహ్మణులు ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని రాష్ట్ర నాయకులు పట్నాల శంకర్రావు అన్నారు. కార్తీకమాసాన్ని పురస్కరించుకుని ఆఖరి మంగళవారం కావడంతో మండలంలోని కాళ్లకూరులో కాళ్ల నాయీ బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో కార్తీక వన సమారాధన, జిల్లా కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు పట్నాల శంకర్రావు, జిల్లా అధ్యక్షులు గుమ్ములూరి శ్రీహరిరావు మాట్లాడారు. అనంతరం శంకర్రావు, శ్రీహరి రావు, జిల్లా కార్యదర్శి కొడవర్తి శివప్రసాద్‌లను సత్కరించారు.

కాళ్లలో...

మొగల్తూరు : కుల, మతాలకు అతీతంగా కార్తీక వన సమారాధన నిర్వహించడం అభినందనీయమని మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు అన్నారు. మొగల్తూరులోని కూరగాయల మార్కెట్‌లో కూరగాయలు, మాంసం వర్తక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం కార్తీకమాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడారు.

In the Court of Principal Junior Civil Judge, Tanuku
O.S. No. 306/2020

Between:
Plaintiff: Bank of Baroda (Erstwhile Vijaya Bank), Alamuru
AND
Defendants:
Kondeti Chandrasekhar and another

వాది తరుపున చేసిన ప్రకటన

ప్రతివాదులు:
1. కొండేటి చంద్రశేఖర్, S/o. వెంకట నారాయణ, హిందువు, పురుషుడు, 51 సం॥లు, డో.నెం. 20-5-8/2, పాలకొల్లు.
2. పీతాని సత్యనారాయణ, S/o. గాంధి, హిందువు, పురుషుడు, 46 సం॥లు, డో.నెం. 21-8-11/ఎ, పాలకొల్లు.

పై నెంబరు దావా గ్రంధములో ప్రతివాదులు అయిన మీకు కోర్టు వారి ఆదేశముల ప్రకారం ఎన్ని పర్యాయములు సమన్లు పంపించిననూ మీకు అమలు జరగనందున శ్రీ కోర్టు వారి ఆదేశముల ప్రకారం ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది ఏమనగా ఈ ప్రకటన తేదీ నుండి 30 రోజులు లోగ మీరు స్వయముగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరై పై నెంబరు దావాలో మీ తాలూకు ఆక్షేపణలు తెలియజేసుకొనవలసినదిగాను, లేనిచో మీ పై పరోక్షంగా చర్యలు తీసుకొనబడునని మీకు తెలియజేయడమైనది.

N.RAVI SHANKAR
Advocate, Tanuku-534211

In the Court of Principal Junior Civil Judge, Tanuku
O.S. No. 201/2020

Between:
Plaintiff: Bank of Baroda (Erstwhile Vijaya Bank), Alamuru
AND
Defendants:
Kondeti Satyanarayana and another

వాది తరుపున చేసిన ప్రకటన

ప్రతివాదులు:
1. కొండేటి సత్యనారాయణ, S/o. సుబ్బారావు, హిందువు, పురుషుడు, డో.నెం. 22-5-8, బిసి ట్యాంకు వీధి, పాలకొల్లు.
2. పీతాని సత్యనారాయణ, S/o. గాంధి, హిందువు, పురుషుడు, డో.నెం. 11-4-18, యడ్ల బజార్, పాలకొల్లు.

పై నెంబరు దావా గ్రంధములో ప్రతివాదులు అయిన మీకు కోర్టు వారి ఆదేశముల ప్రకారం ఎన్ని పర్యాయములు సమన్లు పంపించిననూ మీకు అమలు జరగనందున శ్రీ కోర్టు వారి ఆదేశముల ప్రకారం ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది ఏమనగా ఈ ప్రకటన తేదీ నుండి 30 రోజులు లోగ మీరు స్వయముగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరై పై నెంబరు దావాలో మీ తాలూకు ఆక్షేపణలు తెలియజేసుకొనవలసినదిగాను, లేనిచో మీ పై పరోక్షంగా చర్యలు తీసుకొనబడునని మీకు తెలియజేయడమైనది.

T.RAMA DEVI
Advocate, Tanuku-534211

శ్రీ కోర్టు వారి పత్రికా ప్రకటన

In the Court of the 1st Addl JDI Jr Civil Judge Tanuku
O.S.No.323/22

Between :
UBI (Erstwhile Andhra Bank) Rep by its Sr Manager Relangi Branch ...Plaintiff
And
1. Tholeti Parvathi, W/o Nageswara Rao, D.No.20-4-15, Yedla Bazar, W.No.14, Palakollu (M), W.G.Dist, AP.
2.Vemula Vardhana Rao, S/o Chiranjeevi, Door. No.4-105, Gaggeparru (V), Kontheru (P), Yelamanchili (M), W.G.Dist ...Defendents

పై నంబరు గ్రంథంలో వాది మీ పై బ్యాంక్ లోను రికవరీ నిమిత్తం పై దావా చేసినారని అందులో ప్రతివాదులయిన మీరు అనేక సార్లు శ్రీ కోర్టు వారు మీకు కోర్టు ద్వారాను, తపాల ద్వారాను మీకు పంపించిన దావా సమన్లు మీరు ఉద్దేశ్యపూర్వకముగా తీసుకోకుండా కాలయాపన చేసిన కారణంగా సదరు శ్రీకోర్టు వారు యిందు మూలముగా సదరు దావా సమన్లను యీ పత్రికా ప్రకటన ద్వారా దావా సమన్లు ఆర్డరు చేసినందున సదరు పై నంబరు గ్రంథంలో **ది.26-12-2023** తేదీన మీ హాజరు నిమిత్తం వాయిదా అయియున్నదని ఆ రోజున మీరు వ్యక్తిగతముగా గాని, మీ ప్లీడరు గారి ద్వారా గాని **ఉదయం 10.30 గంటలకు** హాజరు కావలెనని, లేనిచో పై నెంబరు గ్రంథంలో మీకు పరోక్షముగా శ్రీకోర్టువారు ఆర్డరు చేయుదురని యిందుమూలముగా తెలియపరచడమైనది.

వాయిదా : 26-12-2023.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

వాది తరపు అడ్వకేట్
E.S.V.B. Madhavi
Panel Advocate,
Bhimavaram.

మహారాజశ్రీ కొత్తగూడెం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టునందు
O.S. No.185/2023

Between:-
జల్లిపల్లి సుబ్బలక్ష్మీ ...వాది
మరియు
1)మాగంటి వెంకటలక్ష్మీ 2)జంగలి సత్యవతి
3)మాగంటి రామలక్ష్మీ4)మద్దుల సునీత ...ప్రతివాదులు

To,
1)మాగంటి వెంకటలక్ష్మీ, భర్త:లేటు బాబురావు, వయస్సు:58 సం॥లు, వృత్తి:గృహిణి, నివాసం:ఇంటి నెం.1-01సి, తాటికాకులగూడెం గ్రామం, జీలుగుమిల్లి మండలం, ప.గో.జిల్లా.
2)జంగలి సత్యవతి, భర్త:సురేష్, వయస్సు: 40 సం॥లు, వృత్తి: గృహిణి, నివాసం: ఇంటి నెం.1-02, తాటికాకులగూడెం గ్రామం, జీలుగుమిల్లి మండలం, ప.గో.జిల్లా.
3)మాగంటి రామలక్ష్మీ, భర్త:సిద్దు, వయస్సు:36 సం॥లు, వృత్తి: గృహిణి, నివాసం:ఇంటి నెం.1-01సి, తాటికాకులగూడెం గ్రామం, జీలుగుమిల్లి మండలం, ప.గో.జిల్లా.
4)మద్దుల సునీత, భర్త:శ్రీనివాస్, వయస్సు: 34 సం॥లు, వృత్తి: గృహిణి, నివాసం: బండివారిగూడెం గ్రామం, జీలుగుమిల్లి మండలం, ప.గో.జిల్లా.

వాది మీపై పైన తెలిపిన దావా దాఖలు చేసియున్నారు. దావాపై మీకు ఎటువంటి అభ్యంతరాలు ఉన్నచో మీరు ది.24-01-2024 తేదీన ఉదయం 10-30 గం॥లకు పైన తెలిపిన కోర్టువారి ఎదుట మీరు స్వయంగా గానీ లేదా మీ ప్లీడర్ గారి ద్వారా గానీ హాజరై అభ్యంతరములు చెప్పుకోగలరు. లేని యెడల మీ పరోక్షములో తీర్మానం చేయబడు తుందని తెలియజేయడమైనది.

// కోర్టువారి అనుమతితో//

వాయిదా తేదీ:24-01-2024
కొత్తగూడెం,
09-12-2023

ఇట్లు
లక్కినేని సత్యనారాయణ,
న్యాయవాది-కొత్తగూడెం.

మహారాజశ్రీ తాడేపల్లిగూడెం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.P. 26/2023, O.S. 184/2015

బిట్వీన్:
గాజుల సూర్య వెంకట సత్య సీతాదేవి
-DHR/వాది
Vs
దొడ్డిగర్ల వెంకటేశ్వరరావు & 5 అదర్స్
-JDR's 1 to 6 /ప్రతివాద్లు 1 to 6

ప్రకటన

పై నెంబరు దావా గ్రంధములో 4వ JDR మరియు 5వ JDR అయిన మరపట్ల జానకి, W/o. ఏసు, 35 సం॥లు, స్త్రీ, డో.నెం. 2-34, హరిజనపేట, కస్పా పెంటపాడు గ్రామం, పెంటపాడు మండలం, పశ్చిమగోదావరి జిల్లా మరియు 5వ JDR రేవులగడ్డ అమ్మాజీ, W/o. మాణిక్యాలరావు, 34 సం॥లు, డో.నెం. 4-29, హరిజనపేట, కర్కోట బేతపూడి గ్రామం, నర్సాపురం మండలం, పశ్చిమగోదావరి జిల్లా వారలు పై కోర్టు నుండి ఎన్నిసార్లు నోటీసులు పంపించిననూ తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు సబ్‌స్టిట్యూట్ సర్వీసు ద్వారా నోటీసుఏలు అమలు పర్చగలందులకు పత్రికా ప్రకటన ద్వారా ఆర్డరు వేసినందున ఈ పత్రికా ప్రకటన ద్వారా పైన తెల్పిన 4వ JDR మరియు 5వ JDR లకు నోటీసులు అమలుపర్చగలందులకు కోరుచూ ది. 03-1-2024వ తేదీకి వాయిదా వేసినారు. గాన పైన తెల్పిన 4వ JDR, 5వ JDR లు **ది. 03-1-2024వ తేదీన** పైన తెల్పిన కోర్టుకు హాజరై స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరై తమ ఆక్షేపణలు తెలియపర్చుకొనవలెను. అట్లు కాని యెడల మీరు పరోక్షంగా తీర్మానింపబడుదురని యిందుమూలంగా మీకు తెలియపర్చడమైనది.

(కోర్టు వారి ఆర్డరుతో)

S.N.TAJUDDEEN BABA
తాడేపల్లిగూడెం Advocate, Tadepalligudem
ది.12-12-2023 Cell: 9949014216